ఇంటింటికీ 'జగనన్నే మా భవిష్యత్తు'

- ఎమ్మెల్యే డీఎన్నార్
- నియోజకవర్గాల్లో కొనసాగుతున్న 'జగనన్నే మా భవిష్యత్తు'
- గత ప్రభుత్వం కంటే మెరుగైన పథకాలను వివరిస్తున్న నాయకులు



కానుకొల్లులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్ నాయకులు

మండవల్లి: వైఎస్సార్ సీపీ పిలుపు మేరకు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నాలుగో రోజు ఆనందోత్సాహాలతో కొనసాగింది. మండవల్లి మండలం లోకుమూడి, పెరికెగూడెం, భైరవపట్నం, లింగాల, మూడుతాళ్లపాడు, తక్కెళ్లపాడు, కానుకొల్లులో గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం సోమవారం జరిగింది. ఇంటి తలుపు, మొబైల్ ఫోన్‌కు వైఎస్ జగన్ ఫొటో స్టిక్కర్లను గృహ సారథులు, వలంటీర్లు అంటించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు కొనియాడుతున్నారన్నారు. వైఎస్సార్ విగ్రహానికి నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. ఎంపీపీ, మండల జేసీఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము), మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, సర్పంచ్‌లు నాగదాసి థామస్, బోయిడి ధనలక్ష్మి, పొనుగుమాటి సామ్రాజ్యవాణి, కరేటి నాగమణి, తలారి ధనలక్ష్మి, పెరుమాళ్ల పద్మ, చేబ్రోలు సుధారాణి, ఎంపీటీసీలు కమదన నాయనబాబు, పెరుమాళ్ల లక్ష్మీకాంతం, పుట్టి సత్యనారాయణ, ఉప సర్పంచ్‌లు కందేటి నాగేశ్వరరావు, నీలపాల రాధాహరనాథ్, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, గరికపాటి నామ్మోహనరావు, పెరుమాళ్ల రామకృష్ణారెడ్డి, నాయకులు పెరుమాళ్ల కొండారెడ్డి, పెరుమాళ్ల పెద వెంకటేశ్వరరెడ్డి, వల్లూరి ఆదినారాయణ, బోయిన నాగరాజు, అల్లాడ పూర్ణచంద్రరావు, గొంతుపూడి సుభాస్‌చంద్రబోస్, తలారి అన్నేబాబు, దత్తాడ నరసింహారావు, రాజులపాటి యశోదనరావు, ముత్యాల రామచంద్రరావు, ముత్యాల బెనర్జీ, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

గుడివాడ రూరల్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గుంటాకోడూరు, శేరీగొల్వేపల్లి గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్‌లతో కలసి ఇంటింటికీ తిరిగి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఆయా ఇళ్లకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి గెలిస్తేనే రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, పర్నాస సర్పంచ్ రాజేష్, వైఎస్సార్ సీపీ సీనియర్‌నాయకులు గొర్రె పాండురంగరావు, గద్దే వెంకట రామాంజనేయులు (రాము), మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని చౌటపల్లి, తటివర్రు గ్రామాల్లో వైస్ ఎంపీపీలు భట్టు నాగమల్లేశ్వరి, గుంజా వంశీధర్‌లు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించి ఆయా గ్రామాల్లోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్లను అంటించారు. సైదేపూడి, బొమ్ములూరు, గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి వారి అంగీకారంతో సంక్షేమ పథకాల స్టిక్కర్లను అంటించారు.

పామర్రు: రానున్న కాలంలో జగనన్నకే తమ పూర్తి మద్దతు తెలుపుతామంటూ ప్రజలు పేర్కొంటున్నారని 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు అంటున్నారు. కార్యక్రమం సోమవారం నాటికి నాలుగో రోజుకు చేరింది. పామర్రు సచివాలయం-2 పరిధిలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటి తలుపునకు, సెల్ ఫోన్‌లకు సీఎం స్టిక్కర్లను అతికించారు. గత 46 నెలల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాలను వివరించారు. ఐదు ప్రశ్నలకు అభిప్రాయాలను సేకరించి ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేసి రశీదు అందజేస్తున్నారు. ప్రభుత్వానికి మద్దతు తెలిపిన వారిని 82960 82960 నంబర్‌కు మిస్ట్ కాల్ ఇవ్వాలనికోరుతున్నారు. ఆ తర్వాత నిమిషం లోపే ఐవీఆర్ఎస్ కాల్ ద్వారా సీఎం జగన్ కృతజ్ఞతలు తెలియజేయటం జరుగుతోంది. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, వార్డు మెంబరు ఆరేపల్లి శ్రీహరి, పార్టీ నాయకులు నందిపాటి సాంబిరెడ్డి, సజ్జా సుబ్రమణ్యం, సజ్జా భవాని, సజ్జా ప్రకాష్, మేడ శ్రీను, వలంటీర్లు నాగిణి, వెంకటేశ్వరమ్మ, సజ్జ నాగ అన్నపూర్ణలు పాల్గొన్నారు.



గుంటాకోడూరులో పథకాలు వివరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ,విక్టర్

గుడ్లవల్లేరు: అంగలూరులో ఇంటింటికీ 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వలంటీర్లు, గృహ సారథులు, ఇన్‌చార్జులతో ఇంటింటికీ పర్యటించి జగన్ హయాంలో తమకు జరిగిన మేలును అడిగి తెలుసుకున్నారు. స్టిక్కర్లను అంటించుకునేందుకు గ్రామస్తులు ముందుకొచ్చారు. పీఏసీఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, సర్పంచి మేడేపల్లి రవికుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు వీరంకి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని స్పందనలో వినతి

మండవల్లి: నియోజకవర్గంలో ఎస్టీ, ఎస్సీ, ఓబీసీలకు అంబేడ్కర్ పేరున కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని అంబేడ్కర్ అసోసియేషన్ మండవల్లి అధ్యక్షుడు ఎల్ఎస్ భాస్కరరావు, కోశాధికారి దాసరి యోహానురాజు, నియోజకవర్గ భీమ్ పార్టీ కార్యదర్శి వట్టిప్రోలు సుధీర్ కోరారు. ఈ మేరకు తహసీల్దార్ పి.సతీష్, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ జె.శ్రీనివాసరావుకు స్పందన కార్యక్రమంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.

ఆరుగురు హైరిస్క్ గర్భిణుల గుర్తింపు

కైకలూరు: సీతనపల్లి పీహెచ్‌సీ పరిధిలో ఆరుగురు గర్భిణులు హైరిస్క్‌లో ఉన్నట్లు గుర్తించామని డాక్టరు సీహెచ్ హేమలత చెప్పారు. ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రెండు, మూడు నెలల దాటిన 38 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు సీహెచ్‌సీలో సోమవారం నిర్వహించారు. ప్రతి గర్భిణికి ఐరన్ ఫోలిక్ ఆసిడ్ , కాల్షియమ్ సప్లిమెంట్స్ అందించారు. వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులు, సహాయకులకు కైకలూరు సత్యసాయి సేవా సంఘం ఉచిత భోజనాలు అందించారు. కార్యక్రమంలో డాక్టరు అన్నపూర్ణ, సిబ్బంది మూర్తి, శ్రీనివాసరావు, తేరాజమ్మ, సత్యసాయి సేవా సమితి సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఆహార పదార్థాల పంపిణీ



పేదలకు ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్న జేసీ అపరాజితసింగ్

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లా అధికార యంత్రాంగం నేతృత్వంలో సహాయ ఫౌండేషన్ ద్వారా సోమవారం పేదలకు ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో కలెక్టర్ పి రంజిత్‌బాషా, అధికారుల సహకారంతో రూ. 25 వేలు ఇటీవల సహాయ ఫౌండేషన్‌కు నగదును అందజేశారు. జిల్లా యంత్రాంగం ఇచ్చిన నగదుతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఆహార పదార్థాల పంపిణీ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. జేసీ మాట్లాడుతూ ఎంతో మంది పేదలు ఆహారం లేక అలమటిస్తూ ఉంటారని వారికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించటం అభినందనీయమన్నారు. ఫౌండేషన్‌కు తన వంతు సహకారంగా రూ. 5వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. సంస్థ అధ్యక్షుడు ఎండీ ఉస్మాన్‌బాషా, న్యాయవాది బాలాజీ, బొమ్మిడి అయ్యప్పస్వామి, రౌతుల ప్రసాద్, కోన వెంకటేశ్వరమ్మ, తోకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు
- సుబ్బారావుపేటలో గడప గడపకు మన ప్రభుత్వం

మండవల్లి: గ్రామల అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని మూలపేట, సుబ్బారావుపేట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరిగింది. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న ప్రభుత్వ పథకాల లబ్ధిపై ఆరా తీశారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే డీఎన్నార్ తెలిపారు. పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేసి విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన అందజేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన వ్యక్తి సీఎం జగనన్నే అన్నారు. దేశంలోనే ఉత్తమమైన పాలన అందించే ప్రభుత్వం ఏపీ ప్రభుత్వమని పలు రాష్ట్రాలు కూడా అభిప్రాయపడుతున్నాయన్నారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, జెడ్పీటీసీ సభ్యులు ముంగర విజయనిర్మల, వైస్ ఎంపీపీ ఆగస్తీ ఆదివిష్ణు, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు చేబోయిన వీర్రాజు, గుడివాడ మురళీకృష్ణ, మెండా సురేష్, సర్పంచ్ ఇమ్మడి అన్నమ్మ, ఎంపీటీసీ సభ్యులు అగస్తీ ఆదివిష్ణు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, మెండా సురేష్, ముంగర మల్లికార్జునరావు, బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, నిమ్మగడ్డ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

సమస్యలు పరిష్కరించేందుకే 'గడప గడపకు'

- ఎమ్మెల్యే కొడాలి నాని
- బేతవోలులో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం

గుడివాడ టౌన్: ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) అన్నారు. స్థానిక బేతవోలు నిమ్మతోటలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొడాలి నాని పలువురు లబ్ధిదారులను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వలంటీర్ల నుంచి ప్రభుత్వం ద్వారా రావలసిన లబ్ధి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుకు ఏ విధమైన ఆటంకాలు వస్తాయి అన్నది వలంటీర్లు గుర్తించాలన్నారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలన్నారు. మున్సిపల్ పరిధి దాటి పెద్ద సమస్య అయితే తానే స్వయంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. తల్లి దండ్రుల పెన్షన్ విషయంలో కుమారులు, కుమార్తెలు ఉద్యోగాలు చేస్తూ ఇన్కమ్ టాక్స్ చెల్లిస్తున్నట్లయితే వారికి పెన్షన్ రాదన్నారు. ప్రత్యేకించి రేషన్ కార్డు నుంచి వారిని తప్పించాలని అనంతరం మూడు సంవత్సరాలకు పెన్షన్ వస్తుందని లబ్ధిదారుకు తెలిపారు. ఎంతమందికైనా ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు స్థలాల సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇల్లు నిర్మిస్తానన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. హౌసింగ్ ఉద్యోగులు అన్నివేళలా సిద్ధంగా ఉన్నారన్నారు. రూ.26 కోట్లతో త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామన్నారు. స్థానిక నాయకులు సూచనలు మేరకు ఉన్న ఆర్థిక వనరులను బట్టి మున్సిపల్ కమిషనర్ స్వతంత్రంగా నిర్ణయం తీసుకొని చిన్నచిన్న పనులు పూర్తి చేయాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ వి మురళీకృష్ణ, హౌసింగ్ డీఈ రామోజీ నాయక్, తహసీల్దార్ కె. ఆంజనేయులు, మున్సిపల్ ఇంజినీర్లు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు అడబాల అప్పారావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు వీరిశెట్టి నరసింహారావు, చింతల భాస్కరరావు, పోలాసి వాసు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కొడాలి నాని

తల్లిదండ్రులకు బాలుడిని అప్పగించిన పోలీసులు

గుడివాడ రూరల్: పట్టణంలోని నాగన్న చెరువు గట్టు వద్ద నివాసముంటున్న వేమన శ్రీనివాసరావు కుమారుడు పార్థసారథి (12) ఆదివారం సాయంత్రం నుంచి కనిపించడం లేదని బాలుడు తల్లిదండ్రులు టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు. టూటౌన్ సీఐ బి.తులసీధర్ పర్యవేక్షణలో బాలుడి గురించి దర్యాప్తు చేపట్టిన పోలీసులు బాలుడి ఆచూకీ కనుగొని సోమవారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ తులసీధర్ విలేకర్లతో మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో బాలుడు అదృశ్యమయ్యాడని ఫిర్యాదు రాగా తన సిబ్బంది రైల్వే, ఆర్పీఎఫ్ అధికారులకు తెలియచేశామన్నారు. కేవలం 5గంటల్లోనే బాలుడు విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు గుర్తించామన్నారు. వెంటనే బాలుడిని తమ సిబ్బంది పట్టుకుని గుడివాడ తీసుకువచ్చారన్నారు. బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. చిన్న, చిన్న గొడవలు, ఘర్షణల వల్ల పిల్లలు ఇంటి నుంచి వెళ్లిపోతున్నారని, అలా వెళ్లిపోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. తమ బిడ్డను తమకు అప్పగించిన సీఐ తులసీధర్, పోలీస్ సిబ్బందికి బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న టూటౌన్ సీఐ బి.తులసీధర్

న్యాయవాదులు విధుల బహిష్కరణ

కైకలూరు: సమాజంలో న్యాయవాదులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని కైకలూరు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు మాడెం వీరవెంకట సత్యనారాయణ అన్నారు. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో న్యాయవాది హత్య, రాజమండ్రిలో న్యాయవాదిపై ఎఫ్ఐఆర్ నమోదు వంటి ఘటనలను ఖండిస్తూ కైకలూరు కోర్టులో న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. న్యాయవాదుల వెల్ఫేర్ చట్టం అనుసరించి ప్రతి న్యాయవాదికి రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎస్ రాజు, జాయింట్ సెక్రెటరీ చావలి శంకర్‌శాస్త్రి, మహిళా ప్రతినిధి ఎండీ రజిమున్నిసా, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ప్రతినిధి కె.మురళి పవన్, సీనియర్ న్యాయవాదులు అడ్డగర్ల రాంబాబు, పిచ్చుకల పవన్ కాంత్, బి.ఇందిర, కోటయ్య, విజయ్‌కుమార్, రవిబాబు, పి.ప్రసన్నకుమార్, జీ జితేంద్ర, గంగాధర్, విజయ్ కుమార్, హర్ష శ్రీ, శ్రావణి, అలేఖ్య పాల్గొన్నారు.



విధులు బహిష్కరించి కైకలూరు కోర్టు ఎదుట నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

ల్యాబొరేటరీ మాన్యువల్ పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉపకులపతి ఆచార్య రామమోహనరెడ్డి

కోనేరుసెంటర్: కృష్ణా విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.రామశేఖరరెడ్డి రచించిన ఆర్గానిక్ కెమిస్ట్రీ ల్యాబొరేటరీ మాన్యువల్ పుస్తకాన్ని విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె.రామమోహనరావు సోమవారం ఆవిష్కరించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా పుస్తకాన్ని రచించిన రచయిత రామశేఖరరెడ్డిని ఉపకులపతి కె.రామమోహనరావు ప్రత్యేకంగా అభినందించారు. నూతన విద్యావిధానం అనుసరించి రచించిన పుస్తకంలో రసాయనశాస్త్ర విద్యార్థులు పరిశోధనలలో పాటించాల్సిన సురక్షిత విధానాలతో పాటు అనేక కృత్యాల గురించి విపులంగా వివరించామని రామశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ పుస్తకాన్ని తన గురువు పూర్వ రసాయనశాస్త్ర ఆచార్యులు వెంకటేశ్వర్లుకు అంకితమిస్తున్నట్లు పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

పెడన: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని డీఈవో తాహెరా సుల్తానా అన్నారు. పెడనలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాలను నో మొబైల్ జోన్‌లుగా చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఎంఈవో మెటల్దారాణి ఉన్నారు. ఐదు పరీక్షా కేంద్రాల్లో 694 విద్యార్థులకు గాను 687 మంది హాజరయ్యారని తెలిపారు. ఏడుగురు గైర్హాజరయ్యారన్నారు.

ఉపాధి పథకం పనులు ప్రారంభం

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెనుమల్లిలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ జంగం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు వీరమల్లు పెదకొండలరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు వేసవిలో ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం ఎంతగానో దోహపడుతోందన్నారు. పనుల్లో నాణ్యత ఉండేలా రైతులకు ఉపయోగపడేలా పథకం సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు. స్థానిక సొసైటీ అధ్యక్షుడు ముత్యాల రాంబాబు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

పామర్రు: గ్రామంలోని జగనన్న కాలనీలోని ఐదు ఎకరాల్లో జంగిల్ క్లియర్ పనులు నిర్వహిస్తున్నామని ఉపాధి హామీ పథకం ఏపీవో పొలు రాజు అన్నారు. స్థానిక జగనన్న కాలనీలో జంగిల్ క్లియరెన్స్ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక రెవెన్యూ అధికారులు ఆదేశాల మేరకు శ్యామలపురం దగ్గరలో ఉన్న జగనన్న కాలనీలో ఈ పనులు నిర్వహిస్తున్నామన్నారు. 40 మంది ఉపాధి కూలీలతో పనులను చేపట్టామన్నారు. త్వరలో పనులు ముగించాలని కూలీలను ఆదేశించామని అన్నారు. ఈకార్యక్రమంలో ఫీల్డు అసిస్టెంట్, మేట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



పెనుమల్లిలో ఉపాధి పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

మచిలీపట్నంటౌన్: నగరంలోని 28వ డివిజన్‌లో పింఛనుదారులైన అబ్దుల్ సాబేరున్నీసా, షేక్ ముంతాజ్‌బేగంలు ఇటీవల మృతి చెందారు. వీరి కుటుంబాలను ఆదుకునేందుకు ఆ డివిజన్‌లోని తోటి పింఛనుదారులు రూ. 100 చొప్పున సేకరించి వచ్చిన రూ. 36,300 మృతుల కుటుంబాలకు సాయంగా అందించారు. ఒక్కొక్క మృతుడి కుటుంబానికి రూ. 18,150 చొప్పున ఆ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ షేక్ మహమ్మద్‌సాహెబ్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా మహమ్మద్‌సాహెబ్ మాట్లాడుతూ తోటి పింఛనుదారులు మృతి చెందటంతో డివిజన్‌లోని పింఛనుదారులు వారి కుటుంబాల వారికి ఆర్థిక చేయూతనిచ్చేందుకు రూ. 100 చొప్పున సాయం చేసి ఆదుకోవటం అభినందనీయమన్నారు.



మృతురాలు అబ్దుల్ సాబేరున్నీసా మనుమరాలు రమీజాకు నగదు అందజేస్తున్న పింఛనుదారులు

విద్యాలయానికి రూ. 1.50 కోట్ల నిధులు మంజూరు



కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ బాలశౌరి

మచిలీపట్నంటౌన్: నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి సోమవారం ప్రారంభించారు. విద్యాలయానికి వచ్చిన ఎంపీ బాలశౌరిని చిన్నారులు గౌరవ వందనంతో స్వాగతం పలికి తోడ్కని వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో అభివృద్ధి పనుల కోసం సుమారు రూ. 1.50 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని విద్యాలయం సిబ్బంది కోరటంతో బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులు రూ. 10 లక్షలతో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. 17 కంప్యూటర్లతో ఈ ల్యాబ్‌ను సిద్ధం చేశామని పేర్కొన్నారు. 800 మందికి పైగా విద్యార్థులు ఉన్న విద్యాలయంలో సైన్స్‌ల్యాబ్, డిజిటల్ క్లాస్‌రూమ్, ప్లేగ్రౌండ్ అభివృద్ధికి ఇతర పనుల కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులు తాము అడగకుండానే మంజూరు చేయటం పట్ల విద్యాలయం ప్రిన్సిపాల్ సత్యనారాయణ, విద్యార్థులు, సిబ్బంది ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు అంజత్‌బాషా, మాదివాడ రాము, టిడ్కో డైరెక్టర్ పత్తిపాటి రాఘవ (చిన్నారి), సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పూడిక తీత పనులు ప్రారంభం



కోసూరు(మొవ్వ): మొవ్వ మండలం కోసూరులో ఉపాధి హామీ పథకం కింద జగ్గయ్య చెరువు పూడికతీత పనులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పెనుమూడి రమేష్, ఎంపీటీసీ డొక్కు భూలక్ష్మి, నాయకులు గోగినేని పెరుమాళ్ళు, డొక్కు కృష్ణ, పీఏసీఐ చైర్మన్ జొన్నలగడ్డ వీరకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ గోవాడ రవిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీవో కే లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ మండలంలోని 312 గ్రూపులకు చెందిన 4052 ఉపాధి కూలీలు 175 పంట కాలువలు, 3 చెరువుల పూడిక తీత పనుల్లో పాల్గొన్నట్లు ఏపీవో వెల్లడించారు.

వైఎస్సార్ సీపీ నేతకు పరామర్శ



ముదినేపల్లి రూరల్: ముదినేపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు షేక్ గౌస్‌బేగ్‌ను ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పార్టీ నేతలు సోమవారం పరామర్శించారు. గౌస్ బేగ్ కొంతకాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. దీంతో గౌస్‌ను ఆయన ఇంటి వద్ద ఎంపీపీ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు అన్నివిధాలా అండగా ఉంటారని హామీ ఇచ్చారు. గౌస్‌ను పరామర్శించిన వారిలో మోట్రు ఏసుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, అల్లాభక్షు, జంపాన కోటయ్య, నాగరాజు, కొల్లి నాని, సాక్షి సాయి, రాచూరి కుమార్, దివి సతీష్, సిద్ధిక్, పేర్ని పృథ్వీ తదితరులు ఉన్నారు.

పచ్చిరొట్ట పైర్ల సాగుతో భూసారం పెంపు



ఐనంపూడి(పామర్రు): నవ ధాన్యాలతో పచ్చిరొట్ట సాగు చేయటం వలన నేల సారవంతం అవుతుందని గ్రామ సర్పంచ్ భట్టు పరంజ్యోతి అన్నారు. మండల పరిధిలోని ఐనంపూడి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలంలో పొలాలలో పచ్చి రొట్ట సాగు వేయటం వలన ఖరీఫ్, రబీలలో అధికంగా దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయం ఎల్-2 ఎస్ఎఫ్ టీ అరుణ, మాజీ ఎంపీటీసీ బీవీ రాఘవులు, స్థానిక రైతులు, గ్రామస్తులు ర్యాలీలో పాల్గొన్నారు.

చెరువు తవ్వకం పనుల నిలిపివేత



కైకలూరు: మండలంలోని కొల్లేరు గ్రామమైన లక్ష్మీపురంలో చెరువు మరమ్మతులు వివాదంగా మారాయి. అక్కడ రైతు మూడు ఎకరాల్లో చెరువుకు మరమ్మతులు చేయిస్తున్నాడు. అటవీ అధికారులు కొల్లేరు అభయారణ్యం సరిహద్దులో చెరువు కొంతభాగం చొచ్చుకువచ్చిందని అభ్యంతరం వ్యక్తం చేసి పనులను సోమవారం నిలుపుదల చేశారు. దీంతో సదరు రైతు కొల్లేరు అభయారణ్యంలో చెరువు లేదని అంటున్నాడు. ఇప్పుడు సర్వే నంబరు 276లో భూమి అభయారణ్య పరిధిలో ఉందా.. లేదా? అనే విషయంపై మంగళవారం రెవెన్యూ, ఫారెస్టు జాయింట్ సర్వే చేయనున్నారు. ఇటీవల కాలంలో కొల్లేరు అభయారణ్య సరిహద్దుల విషయమై ఇటువంటి వివాదాలు రావడం పరిపాటిగా మారింది.

దేవదాయ శాఖ కమిషనర్‌కు ఆశీర్వచనాలు



మోపిదేవి: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ దేవదాయశాఖ కమిషనర్ శ్రీరామ సత్యనారాయణను చల్లపల్లి ఎస్టేట్ ఆలయాల అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆలయ ప్రధానార్చకులు బుద్ధు పవన్‌కుమార్ శర్మ దేవస్థానం సిబ్బందితో సోమవారం విజయవాడ గొల్లపూడిలోని ఆయన కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాకప్పి, స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదాలు అందచేశారు. ఆలయ వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు.